TGTEL/25/A1907


# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 299 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.25.05.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

# తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ వేడి




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: గత వారం రోజుల్లో తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో వివాదాలు, విద్వేష దూషణలూ పరాకాష్టకు చేరాయి. అధికారంలో వున్న, కోల్పోయిన పాలక పార్టీల కీలక నేతలు, మాజీ ప్రస్తుత ముఖ్యమంత్రులే గాక కేంద్రంలో పాలిస్తున్న బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వ మంత్రులు కూడా ఈ వివాదాలకు ప్రత్యక్ష, పరోక్ష కారకులు కావడం విశేషం. ప్రధాని నరేంద్రమోడీ హైదరాబాద్‌లో సభకు హాజరై ఏపీ ముఖ్యమంత్రినీ, ఉప ముఖ్య మంత్రినీ కలిసి వెళ్లిన వెనువెంటనే ఈ పరిస్థితి రావడం యాదృచ్ఛికం కాదు. ఈ వివాదాలలో బయటి పరిణామాలు మాత్రమే గాక పాలకపార్టీలు అంతర్గతంగానూ మల్లగుల్లాలు పడవలసిన పరిస్థితి మరింత ప్రాధాన్యత కలిగింది. ఈ క్రమంలో పదవులు,ఉద్వాసనలూ, పొత్తులూ, ఎత్తులూ అన్నిటిపై ప్రశ్నలు ఎదురవుతున్నాయి. రూ.వేలకోట్ల విలువైన ప్రజాధనంతో నడిచే నిర్మాణాలూ, ప్రాజెక్టులూ, కేటాయింపులు కూడా సందేహాలకు గురవుతువున్నాయి. ప్రస్తుత మీడియా స్వభావరీత్యానే ఈ విధమైన మౌలిక సమస్యలు వదిలేసి పరస్పర వివాదాలు పార్టీల తగాదాలకు పెద్దపీట వేస్తుంటే నిజమైన సమస్యలపై కేంద్రీకరణ, ప్రజల ఆస్తుల రక్షణ, ప్రజాస్వామ్య లౌకిక విలువల పరిరక్షణ వంటి అంశాలు వెనక్కుపోతున్నాయి.

బీజేపీ ఇరకాటం, బీఆర్ఎస్ దాడి

ప్రధానమంత్రి సభ నాటికే కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసుపై తెలంగాణ రగిలిపోతున్నది. చాలాకాలం కిందటే తలిదండ్రులు ఫిర్యాదు చేసినా పోలీసులు త్వరితంగా రంగంలోకి దిగలేదు. పైగా సదరు మంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధాని సభలోనే పాల్గొనగలిగారు. ప్రధాని పర్యటన సందర్భంగా బీజేపీ సభలోనైతే సంజయ్ మాట్లాడుతూ తన కుటుంబంపై కుట్రలు జరుగుతున్నాయని ఎదురుదాడి కూడా చేశారు.అప్పటికే పోక్సో కేసుపై అలజడి పెరగడంతో రేవంత్ రెడ్డి పోలీసులకు ఆదేశాలిచ్చినట్టు వార్త ప్రసారమైంది. ప్రధాని పర్యటన భద్రతా ఏర్పాట్లలో నిమగ్నమైన కారణంగా ఈ కేసుపై దృష్టి పెట్టలేకపోయామని డిజిపి వివరణ ఇచ్చారు. అయితే తర్వాత కూడా రెండు మూడు రోజుల దాకా ఏ చర్య లేదు సరికదా కేంద్రమంత్రి ఏక్తాయాత్ర అంటూ జరిపి అక్కడ జైశ్రీరాం నినాదాల మధ్య తనను తాను సమర్థించుకుంటూ విమర్శకులకు హెచ్చరికలు చేశారు. భక్తి పేరిట జరిపిన యాత్రలో పోక్సో కేసు సమర్థనలతో మాట్లాడటం బీజేపీ అభిమానులే జీర్ణించు కోలేకపోయిన పరిస్థితి. ఇదే సమయంలో అతన్ని ముఖ్యమంత్రి ఇంట్లోనే దాచి వుంచారని బీఆర్ఎస్ నాయకులొకరు ఆందోళన చేయబోయి అరెస్టయ్యారు. ఈ ఘటనలో బాధితురాలు మైనర్ కాదంటూ విపరీతంగా పోస్టులు ట్రోల్స్ గుప్పించారు.

కొందరు మహిళా యూట్యూబర్లతో సహా సోషల్‌మీడియా, కొన్ని ఛానళ్లు బండిని వెనకేసుకొచ్చే ప్రయత్నం చేశాయి. కేసీఆర్ కుటుంబానికి బండి సంజయ్‌కి కూడా స్వంత జిల్లా అయిన కరీంనగర్‌లో దీనిపై రెండు పార్టీల మధ్య తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. చివరకు హైకోర్టు బెయిల్ నిరాకరించాక గానీ భగీరథ్ అరెస్టు కాలేదు. భగీరథ్‌ను అరెస్టు చేశామని పోలీసులు చెబుతుంటే తానే అప్పగించానని సంజయ్ చెప్పుకున్నారు. చివరకు ముఖ్యమంత్రి కూడా దీన్ని ఖండించవలసి వచ్చింది. అయితే మైనర్ బాలికకు సంబంధించిన విషయంలో తాము జాగ్రత్త తీసుకుంటే బీఆర్ఎస్ మాత్రం ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిం చినట్టు రాజకీయ స్వార్థంతో దాడి చేస్తున్నదని కూడా ముఖ్యమంత్రి విమర్శించారు. బీజేపీతో బీఆర్ఎస్‌కే సంబంధాలున్నాయని, అందుకే కాళేశ్వరం తప్పులపై ఎలాంటి చర్యకు సిద్ధం కాలేదని కాంగ్రెస్ ఆరోపణ. కాంగ్రెస్ కావాలనే కేసీఆర్‌పై తీవ్రమైన ఆరోపణలను పక్కనపెట్టి వేరే వాటిపై విచారణ తతంగాలు జరుపుతున్నదని బీజేపీ ఎదురుదాడి. ప్రధాని పర్యటనలో ముఖ్యమంత్రిని మాతో కలవండని పిలుపునివ్వడంపైనా చాలా చర్చలు నడిచాయి. బీఆర్ఎస్ తీవ్రమైన కుమ్మక్కు ఆరోపణలు చేస్తుంటే ముఖ్యమంత్రి తేలిగ్గా తోసిపుచ్చారు. మొన్నటి దఫా ఎన్నికల తర్వాత తెలంగాణ తమ టార్గెట్ అంటూ హడావుడి చేస్తున్న బీజేపీకి బండి సంజయ్ వివాదం నష్టదాయకమని, ఆయన్ను పదవినుంచి తప్పించాలని ఆ పార్టీలోనే ముసలం పుట్టిన సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు తప్ప ప్రముఖ నేతలెవరూ దీనిపై పెద్దగా స్పందించడం లేదు. ఆయన్ను ఢిల్లీ పిలిపించి మరీ చర్చలు జరపడంతో తొలగింపు కథనాలకు బలమొచ్చింది.

రేవంత్ వ్యూహాలు

బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి గతంలో చేసినట్టు రేవంత్ రెడ్డి తమ పార్టీ నేతలతో టచ్‌లో వుండొచ్చని బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ సెలవిచ్చారు. బీఆర్ఎస్ ఏపీలో వైసీపీ నేత జగన్‌తో కలసి పనిచేస్తున్నదని ఒకవైపు, రేవంత్ రెడ్డి గత సంబంధాలను బట్టి చంద్రబాబుకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మరోవైపు కథనాలు సాగుతూనే వున్నాయి. బీజేపీ-ఆరెస్సెస్‌ల మత రాజకీయాలు, ఇటీవల మళ్లీ కాంగ్రెస్‌కు చేరువైన మజ్లిస్ నేతల మత పాచికలు తరచూ ప్రభావం చూపిస్తున్నాయి. వీటన్నిటి మధ్యనా కార్మికుల పోరాటాలు, విద్యా వైద్య సమస్యలు పేరుకుపోయిన బకాయిలు వంటివి తెరమరుగై పోతున్నాయి. రాజధాని శివార్లలో మంచిరేవుల, మహేశ్వరం వంటి చోట్ల భూమి స్కాములు జరిగాయనే పోటాపోటీ కథనాల మధ్య తాజాగా ఈ.డి కూడా ఒక విచారణ చేపట్టింది. అధికార పార్టీలో విభేదాల కథలు షరామామూలే. అడపాదడపా ప్రకటనలు మినహాయిస్తే కాంగ్రెస్ తన ప్రధాన జాతీయ ప్రత్యర్థి అయిన బీజేపీ మత రాజకీయాలపై,కేంద్రం పెత్తనంపై గట్టిగా కార్యక్రమాలు తీసుకున్నది నామమాత్రమే. 2034 వరకూ అంటే వచ్చే ఎన్నికల తర్వాత మరో దఫా తనే అధికారం చేపట్టి ఆ తర్వాత జాతీయ రాజకీయాల్లోకి పోతానన్నది రేవంత్ మాట. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి బెంగళూరు మకాం మార్చి మళ్లీ లోటస్‌పాండ్‌కు రానున్నారనే వార్తలు కూడా దీంతో పాటే వినిపిస్తున్నాయి. సన్నిహితులుగా పేరున్న కొంతమంది మంత్రులతో సంబంధాలు నెరపడమే గాక సమీకరణలకు తోడవుతున్నారనేది ఆయనపై పరిశీలకుల వ్యాఖ్య.

అమరావతిపై అదే దాడి

కూటమి పాలనలోని ఆంధ్రప్రదేశ్‌లో అప్పుల భారం, నిధుల కొరత వెన్నాడుతున్నాయి. రాజధాని అమరావతి నిర్మాణంలో కొంత కదలిక వున్నా సమస్యలు సవాళ్లు చాలానే వుంటున్నాయి. ఏదో ఒక విధంగా ఈసారి దాన్ని పూర్తి చేయకపోతే ప్రజలు సహించరనే ఒత్తిడి ప్రభుత్వంపై బాగా పనిచేస్తున్నా బయటనుంచి స్పందన పరిమితమే. స్వయం పోషిత రాజధాని అంటున్నా ఇప్పటి వరకూ సర్కారు చేసిన కేటాయింపుల తప్ప భారీగా పెట్టుబడులు వచ్చిందేమీ లేదు. ఇటీవలి కాలంలో వరుసగా సింగపూర్ పర్యటనలు జరుపుతుండటం కూడా మరోసారి వారి జోక్యం పెరిగిన సూచనలిస్తున్నది. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇటీవల తమ పార్టీ సమావేశంలో 'జై అమరావతి బదులు జై ఆంధ్ర' అనాలని పిలుపునివ్వడం చర్చకు దారితీసింది. మొత్తం దృష్టి ఒకచోటనే పెట్టకుండా వికేంద్రీకరణ జరగాలనే వాదనకు దీనివల్ల బలం చేకూరినట్టయింది.కేంద్రం తరపున ఎలాటి ఆర్థిక సహాయం చేయని బీజేపీ కూడా రాజధానిపై పెద్ద ఆసక్తి చూపడం లేదు. కూటమిలో మిగిలిన పార్టీలు ఈ విషయంలో ఎడంగా వుండటం టీడీపీకి సమస్యగా వుందని హిందూ పత్రిక వ్యాఖ్యానించింది.అయితే మాజీ ముఖ్యమంత్రి జగన్ తాడూ బొంగరం లేని మావిగాన్ ప్రతిపాదనను మాత్రం ఎవరూ పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు. గత తప్పిదాన్ని సవరించుకుని వాస్తవికంగా అమరావతి సంపూర్తి చేయడానికి నిర్మాణాత్మక సూచనలు చేసే బదులు జగన్ అధికబిల్లులు చెల్లింపు, అనవసర వ్యయం వంటి ఆరోపణలపైనే నిరతరం మాట్లాడుతున్నారు. మొన్నటి మీడియా గోష్టిలో మరో అడుగు ముందు కేసి మావిగన్ అంటే ముఖ్యమంత్రికి గుండెపోటు వస్తుందని అనవసర ప్రస్తావనలు చేశారు. మాజీ ముఖ్యమంత్రిగా ఇందుకు సంబంధించిన సంఖ్యా వివరాలు, పదేళ్ల పరిణామాలు సమగ్రంగా సమీక్షా పూర్వకంగా చెబుతున్నారా అంటే అదీ లేదు.

కొత్త వివాదాలు, కేసులు....ఏపీలో ప్రాంతాల సమతుల్యత,పాలనా వికేంద్రీకరణ, సామాజిక న్యాయం తప్పనిసరి అవసరమే గానీ కులాల వారీ సమీకరణలు పెరగడం మాత్రం సరైంది కాదు. తమది గన్ కల్చర్ అంటున్న టీడీపీకి సమాధానంగా తన కుటుంబ సభ్యుల హత్యలను మరణాలను జగన్ ప్రస్తావించడం కొత్త చర్చకు దారితీసింది. తాత రాజారెడ్డి హత్య,వైఎస్ ప్రమాద మరణం, బాబాయి వివేకానందరెడ్డి హత్యలను అధికారంలో వున్నప్పుడు సమగ్రంగా విచారించకుండా ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడెందుకు ముందుకు తెచ్చారనే ప్రశ్న అన్ని వైపుల నుంచి వస్తున్నది. నిజానికిది జగన్ సెల్ఫ్‌గోల్ అనే మాట వినిపిస్తున్నది. దీనికి తగినట్టే టీడీపీ అనుకూల మీడియా ఆనాడు రాజారెడ్డి హత్యలో శిక్షలు పడిన దాడికి గురైన వారినిముందుకుతెచ్చింది. జగన్ నరరూప రాక్షసులంటూ,రక్తం తాగుతారంటూ తీవ్రభాషలో కథనాలు ఫోకస్ చేయడంఅభద్రత పెంచడానికే దారితీస్తుందనేసందేహాలు వ్యక్తమవుతున్నాయి. కూటమిలో ఇక్కడ జూనియర్ భాగస్వామి అయినా దేశాన్ని పాలిస్తున్న బీజేపీకి వీటిని అవకాశంగా తీసుకుని మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం తీవ్రం చేస్తున్నది. రఘురామకృష్ణంరాజు వంటివారి వల్ల చిచ్చు రాజుకున్న ఆకివీడులో సుప్రీంకోర్టు స్టే ఇచ్చినప్పటికీ దాని ఆధారంగా ప్రశాంతత తీసుకొచ్చే చొరవ ప్రభుత్వం చూపడం లేదు. తాముపదిహేనేళ్లు కూటమిగా వుంటామని పవన్ కళ్యాణ్ పదే పదే ప్రకటిస్తున్నప్పటికీ బీజేపీ నుంచి ఆ విధమైన వ్యాఖ్యలేమీ లేవు. వైసీపీ, టీడీపీ, జనసేనలతో సంబంధాలగురించి కేంద్ర బీజేపీ నేతలు వ్యాఖ్యల పేరిట తాజాగా కొత్త దుమారం చెలరేగింది. చివరకు ఆ విషయం చెప్పిన ప్రొఫెసర్ నాగేశ్వర్ వాటిని ఉపసంహరించుకున్నట్టు ప్రకటించినా ఆయనపై కేసులు కొనసాగడమే గాక అరెస్టు చేస్తారనే ఊహగానాలు కూడా వినిపిస్తు న్నాయి. ప్రాంతీయ పార్టీలతో బీజేపీ చదరంగం చెలగాటం తెలిసిందే. నిజానికి మాజీ, ప్రస్తుత వైసీపీ నేతలపైఈ కాలంలో ఈడీ దాడులు కూడా జరిగాయి.గనక ఈ విషయంలో ఎవరూ తుదిమాట చెప్పలేరు. ఏమైనా మీడియా వ్యాఖ్యలపై ఖండనలు,ప్రకటనలు చేయొచ్చుగానిఅరెస్టులు కేసులు మాత్రం అవాంఛనీయం.

## డిస్కంల ప్రయివేటీకరణకు ఆమోదం!

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కంలు) ప్రయివేటీకరణకు మార్గం సుగమమైంది. దీనికోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ పంపిణీ సంస్థల పునరుద్ధరణ పథకం (ఆర్‌డీఎస్‌ఎస్)లో చేరేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకంలో చేరడం వల్ల అనేక ఆర్థిక ప్రయోజనాలు ఉంటాయని కేంద్రం ప్రకటించినా, వాటన్నింటి సారాంశం డిస్కంలను ఫ్రాంచైజ్‌లుగా చేసి ప్రయివేటుకు అప్పగించడమే ప్రధాన లక్ష్యం. వీటి అమలు కోసం కేంద్ర ప్రభుత్వం అనేక షరతులు విధించింది. 2017 జనవరి 2న అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఆర్‌డీఎస్‌ఎస్‌లో చేరుతున్నామని ప్రకటించి కేంద్ర ప్రభుత్వంతో ట్రై పార్టీ ఒప్పందం చేసుకుంది. విద్యుత్ ఉద్యోగ సంఘాలతో పాటు పౌర సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో ఈ ఒప్పందం అమలును నిలిపివేసింది. ఇప్పుడు దీనికి ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్ష?తన శనివారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది.




సబ్సిడీల కోసమే రైతు డిస్కం ఏర్పాటుకు ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసినప్పుడే విద్యుత్ ఉద్యోగులు, విద్యుత్‌రంగ నిపుణులు ఇలాంటి ప్రమాదాన్ని అంచనావేసి, ఆ ఏర్పాటును వ్యతిరేకించారు. ఇప్పుడు మంత్రివర్గ ఆమోదంతో ఆ ముసుగు తొలగిపోయినట్టు అయ్యింది. శనివారం మంత్రివర్గ సమావేశం నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వివరించారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు ఆర్‌డీఎస్‌ఎస్‌లో చేరుతున్నాయనీ, మెరుగైన విద్యుత్ కోసమే తాము దీనికి ఆమోదం తెలిపామని వివరించారు. గత బీఆర్ఎస్ సర్కార్ చేసిన నిర్ణయాన్నే తాము అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని జూన్ 1న ఆసీఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ కాగజ్‌నగర్‌లో ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ విడతలో కేటాయించనున్న 2.5లక్ష?ల ఇండ్లలో ప్రతి నియోజక వర్గానికి 2 వేల ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. అందులో 1500 కొత్తవి కాగా, మిగతా 500 ఇండ్లు వివిద కారణాల చేత పూర్తి కాని వాటిని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 14,800 పూరి గుడిసె వాసులందరికి సెకండ్ ఫేస్‌లో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. కోర్ అర్బన్‌లోని 24 నియోజకవర్గాల్లో ఎల్‌ఐజీ స్లాబ్ కింద లక్ష? ఇండ్లు నిర్మించాలని క్యాబినెట్ నిర్ణయించిందని తెలిపారు.

అందులో 18 వేల మంది మాత్రమే స్థలాలున్నాయన్నారు. మిగతా వారికి నివసించే ప్రాంతాల్లోనే ఇండ్లు కట్టిస్తామన్నారు. ఇందుకు సంబంధించి త్వరలో మార్గదర్శకాలు విడుదల చేస్తామని చెప్పారు. లక్ష? ఇండ్లలో ఎంఐజీ స్లాబ్ కింద 30 శాతం ఇండ్లను నిర్మిస్తామనీ, వాటిని లబ్దిదారులకు నామినల్ ధరపై కేటాయించడం ద్వారా వచ్చే మొత్తాన్ని ఎల్‌ఐజీకి వెచ్చిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. 2027 గోదావరి పుష్కరాల పనులకు రూ.1,000 కోట్లు కేటాయిస్తూ మంత్రి వర్గం ఆమోదం తెలిపిందన్నారు. తొలివిడతగా రూ.300 కోట్లు మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని డీసీఎమ్ఎస్‌లను మార్క్‌ఫెడ్‌లో, తెలంగాణ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌ను హాకాలో విలీనం చేసేందుకు క్యాబినెట్ నిర్ణయించిందని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి భూ సేకరణకు రూ. 587 కోట్లు కేటాంచినట్టు తెలిపారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ హబ్ పాలసీని క్యాబినెట్ ఆమోదించినట్టు తెలిపారు. 2030 నాటికి రూ. 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్శించేలా ఈ పాలసీని రూపొందించినట్టు పొంగులేటి తెలిపారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల గురించి మీడియా ప్రతినిధులు అడగ్గా... 'త్వరలో నిర్వహించబోయే క్యాబినెట్ సమావేశంలో చర్చించి, నిర్ణయం తీసుకుంటాం..' అని ఆయన చెప్పారు. విలేకర్ల సమావేశంలో మంత్రులు వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష?ణ కుమార్ కూడా పాల్గొన్నారు.

## ఆధునీకరిస్తున్నా.. ఏటీసీల్లో డ్రాపౌట్లు

వరంగల్ .అమృత్ తెలంగాణ: రాష్ట్రంలోని ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు(ఏటీసీ)గా ప్రభుత్వం ఆధునీకరిస్తున్నా.. డ్రాపౌట్స్ ఉండటం గమనార్హం. అడ్మిషన్లు పెరుగుతున్నా.. మధ్యలోనే ఎందుకు చదువు ఆపేస్తున్నారో అంతు చిక్కడం లేదని నిర్వాహకులు అంటున్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించినట్టు తెలిసింది. వరంగల్, హన్మకొండ, కాజీపేట అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ)లలో తొలి విద్యాసంవత్సరంలోనే డ్రాపౌట్స్ పెరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం, టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (టీటీఎల్)తో పదేండ్ల ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 65 ఐటీఐలను అధునాతన సాంకేతిక కేంద్రాలు(ఏటీసీ)గా తీర్చిదిద్దడానికి శ్రీకారం చుట్టింది. ఇందుకు రూ.2,324.21 కోట్లు ఖర్చు చేయడానికి నిర్ణయించగా, ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.307.96కోట్లు(13.26శాతం), టాటా టెక్నాలజీస్ లిమిటెడ్(టీటీఎల్) రూ.2,016.25కోట్లు(86.74శాతం) సమకూర్చుతుంది. ప్రతి ఏటిసీనీ 13,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ షెడ్ నిర్మించి అత్యాధునిక మిషనరీలు అమర్చింది. టీటీఎల్ ప్రతి ఏటిసీలోనూ ఇద్దరు మాస్టర్ ట్రైనర్లను ఆరుగురు ట్రైనర్లకు శిక్షణనిచ్చి నియమించింది. వారు అధునాతన సాంకేతిక కేంద్రాల్లో కొత్త కోర్సుల్లో విద్యార్థులకు శిక్షణనిస్తున్నారు. రొబోటిక్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్ తదితర ఆరు కోర్సులు




ప్రవేశపెట్టారు. ఈ కోర్సులను పూర్తి చేస్తే సత్వరమే ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

వరంగల్ నగరంలోని ములుగు రోడ్డులోని ఐటీఐ ప్రాంగణంలోనే వరంగల్, హన్మకొండ, కాజీపేట ఏటీసీలను ప్రారంభించారు. టాటా టెక్నాలజీస్ సౌజన్యంతో ఈ ఏటీసీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. 2025 ఆగస్టులో ప్రారంభం కావాల్సిన ఈ ఏటీసీలకు ప్రవేశాలను సెప్టెంబర్‌లోనే పూర్తి చేసినా డిసెంబర్ వరకు నిర్మాణాలు, మిషనరీ పూర్తిస్థాయిలో అమర్చకపోవడంతో ప్రవేశాలు పొందిన అభ్యర్థులు ప్రత్యామ్నాయ కోర్సులను ఎంచుకొని వెళ్లిపోయారు. మూడు ఏటీసీలలో మొత్తం 516 సీట్లుండగా, ప్రస్తుతం 367 మంది అభ్యర్థులు విద్యనభ్యసిస్తున్నారు. 149 మంది విద్యార్థులు ఇతర కోర్సులకు వెళ్లిపోయారు. పీఆర్ఎన్ జనరేషన్‌లో సాంకేతిక లోపాలు అభ్యర్థులు ఈ కోర్సులలో వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకునే క్రమంలో ఆధార్‌తో లింక్ అయిన వారి మొబైల్ నెంబర్‌ను దరఖాస్తులో నమోదు చేసుకోవాలి. అలా నమోదు చేసుకుంటేనే పర్మినెంట్ రిజిస్ట్రేషన్ నెంబర్ (పీఆర్ఎన్) వస్తుంది. ఇతర మొబైల్ నెంబర్‌లను నమోదు చేయడంతో పలువురు అభ్యర్థులకు పీఆర్ఎన్ జనరేట్ కాకపోవడంతో వారి ప్రవేశాలు తీసుకోలేదు. దీంతో ఖాళీలు అధికమయ్యాయి. ఉపకార వేతనాలపై ప్రభుత్వం నిర్లక్ష్యం ఏటీసీల్లో విద్యార్థులకు ప్రతినెలా రూ.2,000 ఉపకార వేతనాలు ఇవ్వనున్నట్టు తొలుత రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ, మొదటి బ్యాచ్ విద్యార్థులు కోర్సు పూర్తి చేస్తున్నా ఉపకార వేతనాలను అందించకపోవడం గమనార్హం. వెంటనే ఉపకార వేతనాలను ఇచ్చి ఆర్థిక సాయం అందించాలని విద్యార్థులు కోరుతున్నారు.?

కోర్సుల ప్రారంభంలో జాప్యం..


2025 సెప్టెంబర్‌లో తరగతులు ప్రారంభం కావాల్సి ఉండగా.. నాలుగు నెలల జాప్యం జరిగింది. షెడ్‌ల నిర్మాణం పూర్తయినా పూర్తిస్థాయిలో అత్యాధునిక మిషనరీని అమర్చడంలో ఆలస్యం జరగడంతో ప్రవేశాలు పొందిన అభ్యర్థులు ఆందోళనకు గురై ఇతర కోర్సులకు వెళ్లారు.

# వరి కొనుగోళ్లు వేగవంతం చేయాలి

## తరుగు పేరిట కోతలు విధిస్తే చర్యలులిపౌర సరఫరాల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

## మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి :మహిళా సంక్షేమ శాఖ మంత్రి సీతక్క




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోళు ,, ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక పై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా పౌర సరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ, జిల్లాల వారీగా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను సమీక్షించి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. అవసరమైన చోట స్థానిక హమాలీలను నియమించుకోవాలని, రవాణా సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టర్లు నిరంతరం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించాలని పేర్కొన్నారు. తాలు, తరుగు పేరిట రైతుల ధాన్యంలో కోతలు విధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అదేవిధంగా "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25 నుంచి 30 వరకు నిర్వహించే మహిళా వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. 'మహిళా ఉన్నతి -- తెలంగాణ ప్రగతి' నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ విసి హాల్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా విసి అనంతరం అధికారులతో సమీక్షిస్తూ, జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి రోజువారీ లక్ష్యాలను సాధించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళా వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని, ప్రతిరోజూ కార్యక్రమాలను మహిళలు, అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, రాజేశ్వర్, డిఆర్డీఓ రవీందర్, మహిళా శిశు సంక్షేమ అధికారి మిల్కా, పౌర సరఫరాల అధికారి నందిని, డిఎం సుధారాణి, వ్యవసాయ అధికారి శ్రీధర్, మార్కెటింగ్ అధికారి గజానన్, రవాణా అధికారి శ్రీనివాస్, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ జ్యోతి యాత్రకు ఘన స్వాగతం

## రాజీవ్ గాంధీ ఆశయాలు యువతకు స్ఫూర్తి : బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్: స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. తమిళనాడులోని శ్రీపెరంబదూర్ నుంచి ఢిల్లీలోని వీరభూమి వరకు కొనసాగుతున్న రాజీవ్ గాంధీ జ్యోతి యాత్ర ఆదివారం ఆదిలాబాద్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా నియోజకవర్గం ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డితో కలిసి బోరంచు శ్రీకాంత్ రెడ్డి డీసీసీ కార్యాలయంలో జ్యోతి యాత్ర బృందానికి ఘన స్వాగతం పలికారు. రాజీవ్ గాంధీ దేశంలో సమాచార సాంకేతిక రంగానికి పునాది వేసిన దూరదృష్టి కలిగిన నాయకుడని కొనియాడారు. యువతకు కొత్త అవకాశాలు కల్పిస్తూ ఆధునిక భారత నిర్మాణానికి ఆయన విశేష కృషి చేశారని తెలిపారు.రాజీవ్ గాంధీ మృతి దేశానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు. ప్రతి ఏడాది రాజీవ్ గాంధీ స్మారక జ్యోతి యాత్ర నిర్వహిస్తున్న శామ్యూల్ ద్రవ్యం మరియు యాత్ర బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



పిసిసి అధ్యక్షుడు జన్మదిన సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి కి కేక్ తినబడుతున్న రైతు

# వరి కొనుగోళ్లు వేగవంతం చేయాలి

## తరుగు పేరిట కోతలు విధిస్తే చర్యలు

## మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి






నిర్మల్ జిల్లా మే 24అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం పలువురు మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాల వారీగా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను సమీక్షించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. అవసరమైన చోట స్థానిక హమాలీలను నియమించుకోవాలని, రవాణా సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టర్లు నిరంతరం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించాలని పేర్కొన్నారు. తాలు, తరుగు పేరిట రైతుల ధాన్యంలో కోతలు విధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అదేవిధంగా "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25 నుంచి 30 వరకు నిర్వహించే మహిళా వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. 'మహిళా ఉన్నతి -- తెలంగాణ ప్రగతి' నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ భవేశ్ మిశ్రా అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో మరింత వేగం పెంచాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా కొనుగోళ్లు పూర్తి చేసి, రోజువారీ లక్ష్యాలను సాధించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళా వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని, ప్రతిరోజూ కార్యక్రమాలను మహిళలు, అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఏఎస్పీ సాయికిరణ్, పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, డీఎం మార్క్‌ఫెడ్ మహేష్, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, డీఆర్డీఓ విజయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ అధికారి వినూత్న, హార్టికల్చర్ అధికారి రమణ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్,పెట్రోల్ రేట్లు వెంటనే తగ్గించాలి:వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్: ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తయ్యే వరకు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచకుండా ఉంచి, ఎన్నికలు ముగిసిన వెంటనే ధరలు పెంచడం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిదర్శనమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి మండిపడ్డారు. డీసీసీ పిలుపు మేరకు ఆదివారం తెలంగాణ చౌరస్తా వద్ద మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల రాజకీయాల కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ ఇప్పుడు మళ్లీ ఇంధన ధరల భారం మోపుతున్నారని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంఉన్నప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకున్నామని, సామాన్యులపై భారం పడకుండా నిర్ణయాలు తీసుకునేదని తెలిపారు. కానీ ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వరుసగా ఇంధన ధరలు పెంచుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ధరల పెంపును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గిమ్మ దీపక్ రావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఖిజార్ పాషా జిల్లా కాంగ్రెస్ కోశాధికారి అభిషేక్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు బండి దేవదాస్ చారి,గౌలి సంజయ్ అక్తర్ అలీ గారు, మాజీ టిటిడి బోర్డు మెంబర్ బెజ్జంకి అనిల్ కుమార్ జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ షేక్ ఇమామ్ , యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ షేక్ నహీద్, సేవాదళ్ ఆఫ్సర్ ఆదిలాబాద్ మార్కెట్ డైరెక్టర్ కొరటి ప్రభాకర్ , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

## వర్షాలకంటే ముందే కొనుగోలు పూర్తి చేయాలి: రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి





నిర్మల్ జిల్లా మే 24 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా లో వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సూచించారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఆదివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, సంబంధిత శాఖల అధికారులతో కలిసి కొనుగోలు కేంద్రాల పరిస్థితి, ధాన్యం తరలింపు, నిల్వ సామర్థ్యాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో ఎక్కడా ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మండలాల వారీగా వివిధ ఏజెన్సీల ఆధ్వర్యంలో జరుగుతున్న కొనుగోళ్ల పురోగతిని సమీక్షించారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడినన్ని లారీలు అందుబాటులో ఉంచడంతో పాటు, హమాలీల సంఖ్యను పెంచి ధాన్యం తరలింపును వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు తాగునీరు, నీడ, కూర్చునే ఏర్పాట్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, జిల్లాలో వరి, మొక్కజొన్న కొనుగోళ్లు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఏజెన్సీల లారీలతో పాటు ఇతర రవాణా సౌకర్యాలను వినియోగించి ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు వెల్లడించారు. ధాన్యం నిల్వ కోసం ప్రభుత్వ, ప్రైవేటు గోదాములు, రైస్ మిల్లులు, జిన్నింగ్ మిల్లులు, రైతు వేదికలు, అవసరమైన చోట్ల ప్రైవేటు ఫంక్షన్ హాలులను కూడా వినియోగిస్తున్నట్లు వివరించారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు కలెక్టరేట్‌కు చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పూలమొక్క అందించి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, అదనపు ఎస్పీ సాయికిరణ్, ఆర్డీఓ రత్నకళ్యాణి, పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు, వ్యవసాయ, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్, తాంసీ మార్కెట్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన మార్కెట్ చైర్మన్....


## ---ప్రతి గింజను కొనుగోలు చేస్తాం...రైతులు ఆందోళన చెందవద్దని భరోసా



అమృత్ తెలంగాణ తాంసి న్యూస్ ఆదిలాబాద్ :ఆదిలాబాద్, తాంసీ వ్యవసాయ మార్కెట్‌లను మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు మార్కెట్ యార్డుల్లో రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం కొనుగోలు ప్రక్రియ, మౌలిక వసతులను పరిశీలించారు. జొన్నల కొనుగోళ్లకు సంబంధించి రికార్డులను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తరలింపునకు అవసరమైన లారీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రైతులు తీసుకొచ్చిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ మే 24, 2026: రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం గోదాములు, రైస్ మిల్లులలో నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని జైపూర్ మండలం ముదిగుంటలో గల బి. ఎస్.వై. రైస్ మిల్, ఇందారంలో గల వరలక్ష్మి రైస్ మిల్, బాలాజీ రైస్ మిల్, సుముఖ రైస్ మిల్ గోదాం, కుందారం లోని అన్నపూర్ణ రైస్ మిల్ లను ఆర్.ఐ. తిరుపతి తో కలిసి సందర్శించి ధాన్యం ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యం దిగుమతిలో ఆలస్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. లారీలు వేచి ఉండకుండా తిరిగి పంపించాలని తెలిపారు. రైస్ మిల్లర్లకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు.సి. ఎం. ఆర్. లక్ష్యాలను వేగంగా పూర్తి చేసేలా రైస్ మిల్లుల యజమానులు అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. హాజీపూర్ మండల కేంద్రంలోని గాయత్రి రైస్ మిల్ ను జిల్లా పౌర సారఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి సందర్శించి ధాన్యం ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. లక్షెట్టిపేట మండలంలో గల శ్రీరామ రైస్ మిల్, శ్రీరామచంద్ర రైస్ మిల్, శివ సాయి రైస్ మిల్, శ్రీ శివరామకృష్ణ రైస్ మిల్ లను జిల్లా పౌరసరఫరాల అధికారి, జిల్లా మేనేజర్, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి సందర్శించి ధాన్యం ప్రక్రియను పరిశీలించారు. అనంతరం దండేపల్లి మండలంలోని శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్, రాధాకృష్ణ రైస్ మిల్, రామ్ లక్ష్మణ్ రైస్ మిల్, జయలక్ష్మి రైస్ మిల్ లను జిల్లా పౌరసరఫరాల అధికారి, జిల్లా మేనేజర్, మండలం పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి ధాన్యం ప్రక్రియను పరిశీలించారు. లక్ష్మీనరసింహ గోదామును సందర్శించి ధాన్యం తరలింపు, నిల్వ లకు సంబంధించి అందుబాటులో ఉన్న అవకాశాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుండి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని గుర్తించిన గోదాములకు, రైస్ మిల్లులకు కేటాయించిన ప్రకారం తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ధాన్యం రవాణాకు అవసరమైన లారీలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హాఫ్ సారీ / ధోతి వేడుకకు హాజరైన మార్కెట్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ : దస్నాపూర్‌లోని తనిషా గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన అద్విత / రిషిత్ రెడ్డి హాఫ్ సారీ మరియు ధోతి కార్యక్రమానికి ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి, మౌనిక దంపతులను కలిసి పిల్లలకు ఆశీర్వాదాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి





అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ మే 24, 2026 : రైతు సంక్షేమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వివిధ ప్రాంతాల నుండి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఇతర అధికారులతో కలిసి ఇతర మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు,హౌహౌపార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు,హౌహౌశాసన సభ్యులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సాగు జరిగిందని, ఇందులో 75 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల 575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 8 వేల 749 కోట్ల రూపాయల కనీసం మద్దతు ధరను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 21 కోట్ల గోనె సంచులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో వేచి ఉన్న 8 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేపట్టాలని తెలిపారు. ఈ నెల చివరికల్లా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, సరిహద్దు జిల్లాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి బయట రాష్ట్రాల నుంచి వరి ధాన్యము, జొన్నలు, మొక్కజొన్నలు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలిపారు. తాలు, తరుగు విషయంలో రైస్ మిల్లర్లు, దళారులు రైతులను మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు త్వరగా టాబ్ లో నమోదు చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు ఎలాంటి నష్టం రాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో తప్పుడు వార్తలను ఖండించాలని, ప్రతికూల వార్తలపై అధికారులు వెంటనే స్పందించాలని, రికార్డు స్థాయిలో కొనుగోలు చేసిన విషయాలను ప్రచారం చేయాలని తెలిపారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని, సరిపడా హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. గతంలో రైతులు వరి ధాన్యం కొనుగోలు నగదు చెల్లింపు విషయంలో నెలల తరబడి వేచి ఉండవలసి వచ్చేదని, ఇప్పుడు వెంటనే చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణాల అభివృద్ధిలో భాగంగా వాయు కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా వ్యవసాయ వ్యర్థాల కాల్చివేసే రైతులకు వాయు కాలుష్య నివారణపై అవగాహన కల్పించాలని తెలిపారు.

అనంతరం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, పంచాయతీరాజ్- గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ లతో కలిసి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ, మండల స్థాయిలో ఇందిరా మహిళా శక్తి భవనాలు, అంగన్వాడీ కేంద్రాల శంకుస్థాపన, మహిళల భద్రత, పోష్ చట్టంపై అవగాహన కల్పించడం, సోలార్ పవర్ ప్లాంట్ల స్థాపన, మహిళ మండల సమాఖ్య ప్రత్యేకహౌహౌసాధారణ కార్యవర్గహౌహౌసమావేశాల నిర్వహణ, ఉల్లాస్ కార్యక్రమం, అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బ తినకుండా జిల్లాలో గుర్తించిన గోదాములు, కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు ధాన్యం తరలించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి అధికారుల సమన్వయంతో ప్రతిరోజు వరి ధాన్యం ప్రక్రియ పురోగతిపై పర్యవేక్షించడం జరుగుతుందని, వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు సీఎంఆర్ ప్రక్రియ పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కార్యక్రమాలను అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# చదువుతోనే సమాజంలో మార్పు



మిడ్జిల్ అమృత్ తెలంగాణ: చదువు ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని, కష్టంతో అనుకోకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవడం చాలా సంతోషంగా ఉందని జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, రంగారెడ్డి గూడా మాజీ సర్పంచ్ శశికళ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని షారోను మెమోరియల్ చర్చి ఆధ్వర్యంలో మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలకు చెందిన డాక్టర్ చదువు పూర్తి అయిన 16 మంది విద్యార్థులకు ఘనంగా శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డాక్టర్ చదువు ఎంతో కష్టంతో కూడుకున్నదని కష్టపడి చదువుకొని డాక్టర్ అయినందుకు విద్యార్థులను అభినందించారు. పేద ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో ఎంతో మంది పేద ప్రజలు ఉన్నారని వారికి నాణ్యమైన వైద్యాన్ని అందిస్తే ప్రజలు మంచి గుర్తింపు ఇస్తారని చెప్పారు. మండలంలో 16 మంది విద్యార్థులు డాక్టర్లు కావడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. వైద్య విద్య చదువుకున్నందుకు మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు ఎడ్ల శంకర్ ముదిరాజ్, పాస్టర్ రాజారత్నం, సంఘ పెద్ద రత్తమ్మ, అడ్వకేట్ నోవా బిల్ గేట్స్ రెడ్డి, డాక్టర్లు రిషిక, సుప్రజ చంద్ర , రోహిత్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడు కుటుంబాలకు ఆర్థిక సాయం



చౌటుప్పల్ రూరల్:అమృత్ తెలంగాణ: రాజీవ్ స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామానికి చెందిన పాలమాకుల యాదయ్య,

చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లికి చెందిన ఉదరి కిష్టయ్య, చౌటుప్పల్ పట్టణానికి చెందిన కేశవాచారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 15,000 చొప్పున ఆర్థిక సాయం అందించినట్లు వెల్లడించారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో ఈ సాయం అందించామని,రాజీవ్ ట్రస్ట్ ఎల్లప్పుడూ పేదలకు అండగా నిలుస్తుందని ఉబ్బు వెంకటయ్య పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి ఎంఏ ఖయూమ్ కార్యనిర్వాహక కార్యదర్శి నల్ల నరసింహ గుండు మల్లయ్య, పాలమాకుల నరసింహ, కొడెం రాములు, దుర్గం శ్రీనివాస్, తడక ఆంజనేయులు, బత్తుల లింగస్వామి గౌడ్, బొజ్జ బుచ్చయ్య, ఉదరి సురేష్, ఉదరి రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# కేశఖండన మహోత్సవంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బోథ్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తిరుపతి కుమారుడి కేశఖండన మహోత్సవ కార్యక్రమం వారి స్వగ్రామంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బోథ్ సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్, ఉప సర్పంచ్ విజయలక్ష్మి, వార్డు సభ్యులు ఐశ్వర్య, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్, మాజీ బోథ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహ దాస్, మాజీ ఎంపీటీసీ చాట్ల ఉమేష్, నాయకులు బొజ్జ సాయన్న, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యండి సద్దాం, చందు తదితరులు పాల్గొన్నారులి



# మీడియా ప్రతినిధులపై దాడులను ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాలి

బోనకల్ :అమృత్ తెలంగాణ: మీడియా ప్రతినిధులపై అరాచకవాదుల దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలని, మీడియా స్వేచ్ఛను హరించి వేస్తున్న అరాచక వాదులను అన్ని పార్టీల వారు బహిష్కరించాలని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు మండల కార్యదర్శి కిలారు సురేష్ కోరారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ పరిధిలోని బోనకల్ మండల కేంద్రంలో గల స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో ఆదివారము ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమపై వార్తా కథనాలు రాశారనే కక్షతో మండల పరిధిలోని చిన్న బీరవల్లి గ్రామానికి చెందిన పిల్లి రాహుల్, పాకాలపాటి మోహన్ రాయ్ కాంగ్రెస్ పేరుతో అరాచకాలు, దౌర్జన్యాలు చేస్తూ చివరకు మీడియా ప్రతినిధులపై దాడులు చేయటం హేయమైన చర్య అని వారు తీవ్రంగా ఖండించారు. పిల్లి రాహుల్, పాకాలపాటి మోహన్ రాయ్ ప్రతి విషయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఆయన సతీమణి మల్లు నందిని పేరు చెబుతూ




అరాచకాలకు పాల్పడుతున్నారని, ఇలాంటి వారి వలన, కాంగ్రెస్ కు చెడ్డపేరు వస్తుందని వారు తెలిపారు. డిప్యూటీ సీఎం, మల్లు నందిని ఇటువంటి అరాచక వాదులను కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించాలని కోరారు. అరాచకాలు, తప్పుడు పనులు, దౌర్జన్యాలు చేస్తూ కాంగ్రెస్ పేరు చెబుతున్నారని వారు తెలిపారు. తమపై వార్తా కథనాలు రాసారని కక్షతో పథకం ప్రకారం ఒకే రోజు ముగ్గురు విలేకరులపై దౌర్జన్యాలు, దాడులు చేశారన్నారు. గత కొన్ని రోజులుగా వీరు ఓ ముఠాగా ఏర్పడి కారులో తిరుగుతూ తమకు వ్యతిరేకంగా వార్తలు రాసిన జర్నలిస్టులపై దాడు చేయటాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని వారు కోరారు.

# ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొని యువత ముందుకు సాగాలి : జిల్లా కలెక్టర్ అంకిత్




అమృత్ తెలంగాణ: పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆక్షన్ ప్లాన్‌లో భాగంగా జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 18 వ తేదీ నుండి ఈ రోజు వరకు యువజనోత్సవ వారోత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని వివిధ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా 04-05-2026న ఖమ్మంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన 105 మంది యువతీ యువకులకు జిల్లా కలెక్టర్ ప్రొవిజినల్ ఆఫర్ లెటర్లను అందజేశారు. యువత ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. యువత అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి బలమైన పునాది అని అన్నారు .

అనంతరం సీఎం కప్ -- 2026తో పాటు ఇతర క్రీడా పోటీలలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు, సమ్మర్ క్యాంపుల్లో విశేష ప్రతిభ ప్రదర్శించిన యువతకు జిల్లా కలెక్టర్ మెడల్స్ ప్రదానం చేసి అభినందించారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జిల్లా యువత ప్రతిభ చాటుకోవడం గర్వకారణమని అన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా డిపార్ట్మెంట్ ఆఫ్ టూరిజం రూపొందించిన “తెలంగాణ టూరిజం బ్రాండ్ కిట్ -- తెలంగాణ జరూర్ ఆనా”ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక, పర్యాటక విశేషాలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో ఈ బ్రాండ్ కిట్ ఉపయోగపడుతుందని తెలిపారు .

జిల్లా యువతకు టూరిజం శాఖ అందిస్తున్న “సర్టిఫికేట్ కోర్స్ ఆన్ మ్యూజియాలజీ” మరియు “సర్టిఫికేట్ కోర్స్ ఆన్ ఆర్కియాలజీ” కోర్సుల గురించి కలెక్టర్ వివరించారు. టూరిజం రంగంపై ఆసక్తి ఉన్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందవచ్చని సూచించారు. కోర్సులకు సంబంధించిన పూర్తి వివరాల కోసం కో-ఆర్డినేటర్ డా. పి. నాగరాజు (డీడీ, మ్యూజియమ్స్)ను ఫోన్ నెంబర్లు 9849905722, 9849905723 ద్వారా లేదా archaeologydht@gmail.com ద్వారా సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి యం. పరంధామ రెడ్డి, జిఎం / డిఐసి/ మధుసూదన్ రెడ్డి, /పి ఎల్ వో పృథ్వి, ప్రశాంతి నగర్ సర్పంచ్ లైలా, శ్రీ రామచంద్ర డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ పద్మ, వైస్ ప్రిన్సిపాల్ వనజ క్రీడ కోచ్ లు: అబ్దుల్ నబి, కాసి హుస్సేన్, నాగేశ్వర్ రావు, లగడపాటి రమేష్, వైవిశ్రీనివాస్, డానియల్ రాంబాబు, నవీన్, గిరి ప్రసాద్, నాగేంద్ర, జగన్నాథ్, పాపరాజు, శ్రీనివాస్, నాగ శివాజీ, మల్లికార్జున్, ప్రమీల, రవి కిరణ్, అఖిల్, కార్యాలయ సిబ్బంది తిరుమలరావు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఘనంగా పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



కమ్మర్‌పల్లి:అమృత్ తెలంగాణ: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు బి.మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్ కేక్ కట్ చేసి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ తరపున మహేష్ కుమార్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేష్ కుమార్ గౌడ్ క్రమశిక్షణకు, విశ్వసనీయతకు మారుపేరు అన్నారు. పార్టీ అధికారంలో లేని సమయంలో కష్టకాలంలో కూడా పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారిలో మానసిక స్థైర్యాన్ని నింపి అధికారంలో రావడానికి ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన సూచనతో ముందుకు వెళ్లి పార్టీ పటిష్ఠతకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని, ప్రజా పాలనలో భాగమై తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య, మాజీ మండల అధ్యక్షుడు సుంకేట రవి, ఉప్లూర్ గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్, ఉప సర్పంచ్ తక్కురి శేఖర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మురళి, డీసీసీ నాయకులు తిప్పిరెడ్డి శ్రీనివాస్, తక్కురి దేవేందర్, బోనగిరి లక్ష్మణ్, బద్దం తిరుపతి రెడ్డి, సుంకరి విజయ్, బుచ్చి మల్లయ్య, కమ్మర్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గణేష్ గౌడ్, సీనియర్ నాయకులు గంగారెడ్డి, నిమ్మ ప్రసాద్, వన్నెలా రాజేశ్వర్, శివసరం గణేష్, డాక్టర్ నరేష్, శైలేందర్, అజర్, సాధుల్లా, మొకిమ్, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



అశ్వారావుపేట:అమృత్ తెలంగాణ: ఆర్ఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ అశ్వారావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మీడియా కో-ఆర్డినేటర్ మడిపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన కాసానీ పద్మశేఖర్ గార్డెన్‌లో ఆదివారం మండల అధ్యక్షులు ఉస్మాన్ బాబా, కార్యదర్శి ఫంబి ప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు బండి కొమరయ్య హాజరై గ్రామీణ వైద్య మిత్రులు ప్రాథమిక వైద్య సేవలకు మాత్రమే పరిమితం కావాలని సూచించారు.అధికంగా యాంటీబయాటిక్స్ వినియోగించకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మండల అధ్యక్షులు మాట్లాడుతూ... పరిమిత స్థాయిలోనే వైద్యం అందించాలని, పరిస్థితి అదుపులో లేకపోతే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు రోగులను తరలించాలని సూచించారు.

# చేపూర్‌లో చితా ఫోర్స్ మెరుపు దాడి

ఆర్మూర్: మండలంలోని చేపూర్ గ్రామంలో జూదం,పేకాట స్థావరాలపై ఆదివారం చితా ఫోర్స్ సిసిఎస్ ఏసీపి మస్తాన్ అలీ ఆధ్వర్యంలో పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనే లక్ష్యంగా పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా నిఘా తీవ్రం చేసిన పోలీసులు, మండలంలోని ఒక పెద్ద పేకాట స్థావరాన్ని బట్టబయలు చేశారు. గ్రామ శివార్లలో గల సాయన్న ఫామ్ హౌస్ లో పెద్ద ఎత్తున పేకాట సాగుతున్నట్లు పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది. దీంతో చీతా టీం సభ్యులు అత్యంత వ్యూహాత్మకంగా, అకస్మాత్తుగా (మెరుపు దాడి) సాయన్న ఫామ్ హౌస్‌ను చుట్టుముట్టారు. పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించిన జూదరులను సిబ్బంది చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ మెరుపు దాడిలో పోలీసులు ముగ్గురు (3) పేకాట రాయుళ్లను సంఘటనా స్థలంలోనే అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 18,300 నగదు స్వాధీనం చేసుకున్నారు.వారి వద్ద 2 కార్లు, 3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన ముగ్గురు నిందితులను, స్వాధీనం చేసుకున్న నగదు, కార్లు, సెల్ ఫోన్లను చీతా ఫోర్స్ సిబ్బంది తదుపరి విచారణ, చట్టపరమైన చర్యల నిమిత్తం పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ (స్టేషన్ హౌస్ ఆఫీసర్)కి అప్పగించి,నిందితులపై కేసు నమోదు చేస్తున్నట్టు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఫామ్ హౌస్‌లు, తోటలు లేదా రహస్య ప్రదేశాలలో ఎలాంటి జూదం, పేకాట క్లబ్బులు నిర్వహించినా, చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని,వారిపై కఠినమైనచట్టపరమైన చర్యలు (పీడీ యాక్ట్ వరకు) ఉంటాయని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# కెతికా అందం కెవ్వు కేక



కెతికా శర్మ.. పరిచయం అక్కర్లేని అందాల అపరంజి. ఎప్పుడూ మత్తెక్కించే ఫోటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకునే ఈ కుర్రది ఎంతో మంది కుర్రాళ్లకు నిద్రలేని రాత్రులను మిగిలిస్తోంది. రొమాంటిక్ సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయం అయింది కెతికా శర్మ. ప్రముఖ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ తన కుమారుడు హీరోగా పెట్టి చేసిన ఆ సినిమా అట్టర్ ఫ్లాప్ అయింది. ఆ తర్వాత వైష్ణవ్ తేజ్ తో రంగరంగ వైభవంగా సినిమా చేసింది ఈ బ్యూటీ. ఆ సినిమా కూడా డిజాస్టర్ గా మిగిలిపోయింది. ఈ సినిమాలు ప్రేక్షకులను మెప్పించలేకపోయినా.. కెతికా శర్మ మాత్రం తన అందంతో కుర్రకారును మెప్పిస్తూనే ఉంది. మోడల్ గా ఉన్నప్పుడే ఒక రేంజ్ లో క్రేజ్ సంపాదించుకుంది కెతికా. సినిమాలతో ప్రేక్షకులకు పరిచయం కావడంతో తన అందాల ప్రదర్శన డోసును అమాంతం పెంచేసింది. సినిమాల గెలుపు ఓటములతో సంబంధం లేకుండా సోషల్ మీడియాలో ఈ బ్యూటీ తన అందచందాలను ఆరబోస్తూనే ఉంది. తాజాగా వెల్వెట్ టాప్ వేసుకున్న ఫోటోలను ఈ కుర్రది తన ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ లో పోస్టు చేసింది. అందులో ఈ బ్యూటీ చాలా ఘాటుగా కనిపిస్తోంది. తన ఎద ఎత్తులను లోతులను కొలుచుకోండి అన్నట్లుగా ఫోజులు ఇచ్చింది. రెండు చేతులు పైకెత్తి ఎద సంపదను ఆసాంతం చూపిస్తోంది. రెండు చేతుల పక్క నుండి కైపుగా చూస్తూ కుర్రాళ్ల మతి పోగొడుతోంది. సినిమాలతో ఎలాగూ గుర్తింపు రాకపోవడంతో ఇక సోషల్ మీడియానే తన వేదికగా మార్చుకుంది ఈ రొమాంటిక్ బ్యూటీ. తాను ఎలాంటి సినిమాలకైనా రెడీ అన్నట్లుగా ఉంటున్నాయి తన పిక్స్. కేతిక శర్మ మొత్తానికి గ్లామర్ తో మాత్రం కేక పుట్టిస్తోంది. ప్రస్తుతం ఈ అమ్మడు అదీ ఇదీ అని కాకుండా అన్ని ఫిల్మ్ ఇండస్ట్రీలతోనూ టచ్ లో ఉన్నట్లు తెలుస్తోంది. తెలుగు సినిమాల్లో నటించేందుకు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. అలాగే ఈ అమ్మడికి తమిళ ఇండస్ట్రీ నుండి కూడా కొన్ని ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. వీలైతే హిందీ సినిమాల్లోనూ నటించి అక్కడ కూడా జెండా పాతేందుకు సిద్ధంగా ఉంది కేతిక శర్మ.

# అతని ప్రవర్తనతో చాలా భయపడ్డా!



ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. సౌత్ లో కనిపించాలంటే హీరోయిన్ మరీ సన్నగా ఉండకూడదని, అలా ఉంటే తప్పని శరీరాకృతి విషయంలో తాను ఎన్నో ఛాలెంజెస్ ఎదుర్కొన్నట్టు మాళవికా తెలిపింది. ఒకప్పుడు తనపై ఎన్నో విమర్శలు వచ్చాయని మాళవిక వెల్లడించింది. గతంలో తనపై వచ్చిన విమర్శలు తనను ఎంతగానో బాధించాయని చెప్తూ తనకు ఎదురైన ఓ చేదు అనుభవాన్ని మాళవిక బయటపెట్టింది. ఒకరోజు రాత్రి తాను ఫ్రెండ్స్ తో కలిసి ముంబైలోని లోకల్ ట్రైన్ లో జర్నీ చేశానని, ఆ జర్నీ టైమ్ లో తనని ఒకతని ప్రవర్తన చాలా భయపెట్టిందని మాళవికా మోహనన్ తెలిపింది. మరో సినిమాను ఓకే చేసిన ప్రభాస్ జర్నీ చేస్తున్న టైమ్ లో ఆ కంపార్ట్మెంట్‌లో తను, తన స్నేహితులు తప్ప ఎవరూ లేరని, ఆ టైమ్ లో ఒకతను తమ కంపార్ట్మెంట్ లోకి వచ్చేందుకు ట్రై చేశాడని, అక్కడున్న గ్లాస్ డోర్ నుంచి తొంగిచూస్తూ ముద్దిస్తావా అని సైగలు చేశాడని, అతని ప్రవర్తన తనను, తన ఫ్రెండ్స్ ను భయపడేలా చేసిందని, ఆ టైమ్ లో అసలేం చేయాలో అర్థం కాలేదని మాళవిక వెల్లడించింది. అలా భయపడుతూ ఉండగా ట్రైన్ మరో స్టేషన్ కు వచ్చిందని, అక్కడ తమ కంపార్ట్మెంట్ లోకి మరికొంత మంది వచ్చాక తమ భయం మొత్తం పోయిందని మాళవిక తెలిపింది. ఇక హీరోయిన్ లుక్స్ విషయంలో కూడా మాళవిక మాట్లాడింది. కొంచెం బరువు పెరిగి నార్త్ లో సినిమా చేయాలనుకుంటే అక్కడ ఛాన్సులు రావని, నార్త్ సినిమా కోసం కొంచెం సన్నబడి తిరిగి సౌత్ కు వస్తే ఇక్కడ బొద్దుగా ఉంటేనే బావుంటావంటారని మాళవిక తనకు ఎదురైన అనుభవాలను చెప్పుకొచ్చింది. దీంతో ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తల్లో కన్ఫ్యూజ్ అయ్యానని, తర్వాత మెల్లిగా సిట్యుయేషన్స్ అర్థమయ్యాయని ఏదేమైనా ఫిట్‌గా, హెల్తీగా ఉండాలని డిసైడ్ అయినట్టు అమ్మడు తెలిపింది. తన కెరీర్ స్టార్టింగ్ లో సన్నగా ఉన్నానని ఎంతోమంది ట్రోల్ చేశారని, ఆ తర్వాత కొంచెం లావు అయ్యేసరిగా అప్పుడు కూడా తనను విమర్శించారని చెప్పిన మాళవిక దక్షిణాది హీరోయిన్లు ఎక్కువగా బొడ్డు మీదనే ఫోకస్ చేస్తారని, సోషల్ మీడియాలో కూడా బొడ్డు కనిపించేలా దిగిన ఫోటోలనే షేర్ చేస్తారని సంచలన వ్యాఖ్యలు చేసింది మాళవిక.

# హైబ్రిడ్ పిల్లతో అందుకే అందరికీ ఇబ్బంది!

సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. ఆమెతో కలిగిన అనుభవాన్ని చందు రివీల్ చేసాడు. ఆ సమయంలో కథ, పాత్రల విషయంలో సాయిపల్లవి రెయిజ్ చేసే డౌట్లు మామూలుగా ఉండవు..ఆమెతో ఎవరు సినిమా తీయాలన్నా? ఒప్పించాలన్నా వాళ్లకు చుక్కలు కనిపిస్తాయన్నారు. సాయి పల్లవిని ఒప్పించడం అంటే? ఏ డైరెక్టర్కి అయినా ఓ సవాల్ గానే ఉంటుందని తన అనుభవాన్ని చెప్పే ప్రయత్నం చేసారు. తాజాగా సాయి పల్లవి కథలను ఎలా ఎంచుకుంటుందో రివీల్ చేసింది ఎలాటి పాత్రలోనైనా దాని లోతెంత అని చూస్తా. ఆ పాత్రలో బరువైన భావోద్వేగం ఉందా? లేదా? అన్నది ఎక్కువగా చూస్తా. దాని మీద నాలో నేనే విశ్లేషణ చేసుకుంటా. నటిస్తే ఎలా ఉంటుంది అన్నది మాత్రం సీరియస్ గా ఆలోచన చేస్తా. అన్నది తర్వాత సంగతి ఆ పాత్ర ద్వారా ప్రేక్షకుల్లో ఎంత వరకూ గుర్తింపు వస్తుందన్నది చూసుకుంటా. ఎందుకంటే ప్రేక్షకులకు నిజాయితీగల కథలు మాత్రమే చెప్పాలి. ఏ పాత్ర పోషించినా అందులో భావోద్వేగానికి ప్రేకేక్షకులు కనెక్ట్ అవ్వాలి. అలా కనెక్ట్ కాలేనప్పుడు ఎంత గొప్ప పాత్ర పోషించినా అది వృద్ధా ప్రయత్నమే అవుతుంది. అవార్డుల కన్నా ప్రేక్షకుల ప్రేమను గెలుచు కోవడం అన్నది గొప్ప విషయం. కానీ.. అవార్డుల గురించి ఎప్పుడు ఆలోచించను. ప్రేక్షకుల మెప్పు తర్వాత అవార్డులు వస్తే దాన్ని బోనస్ గా మాత్రమే భావిస్తాను. అలా అవార్డులకు రెండో ప్రాధాన్యత ఇస్తానని తెలిపింది. సాయిపల్లవి అందుకే తక్కువ సినిమాలు చేయగల్గింది. నటిగా తనకంటూ కొన్ని పరిమితులు విధించుకుని కొనసాగుతుంది. ప్రకటనల్లో కనిపించదు...గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుంది. కోట్లు ఇస్తామన్నా నో ఛాన్స్ అంటూ రిజెక్ట్ చేస్తుంది



ఈశాన్యామహేశ్వరి హాట్ ఇన్ బ్లూ

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com